

## ఇంటర్, 10వ, తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి  రామకృష్ణరావు

మిగతా 2లో...




బుధవారం 25-2-2026 పేజీలు : 10

# రంగంపేటలో రంగనాయకస్వామి ఉత్సవాలు



భజన మండలి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి

శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి పర్యవేక్షణ లో పూజల నిర్వహణ

మిగతా 9లో...

కొల్చారం (ప్రజాజ్యోతి) పిబ్రవరి 24:

వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేటలో  17 వందల శతాబ్దంలో రెడ్డి రాజుల  కాలంలో నిజాం రాజులచే ఆడపులిగా పిలవబడ్డ రాణి శంకరమ్మ దత్తత పుత్రుడైన రాజ సదాశివరెడ్డి కాలంలో ఆలయం నిర్మించబడినదిగా చరిత్ర ద్వారా తెలియవస్తుంది.ఇక్కడి స్వామి వారి విగ్రహం పూర్తిగా శ్రీరంగంలోని స్వామివారిని పోలి ఉండడం కనిపిస్తుంది.స్వామి వారి పక్కనే 12 మంది ఆళ్వార్లు కనిపిస్తారు. శ్రీరంగం నుంచి మహా ప్రసాదాన్ని తీసుకువచ్చి,అఖండ దీపములచే స్వామివారిని నెలకొల్పారు.పూర్తి రాతి కట్టడం డంగు సున్నంతో నిర్మించబడ్డ దేవాలయం కొంతమేర దెబ్బ తినడం జరిగింది.దీంతో భక్తుల సహకారంతో రంగనాయక భజన మండలి,ఆలయ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేపట్టి పునర్నిర్మాణం గావించారు.





## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలాంటివి

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి

రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేత

5 లో..



మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 24: ఇందిరమ్మ రాజ్యంలోని తెలంగాణ ప్రభుత్వాని కిఅభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హవెలి ఘనపూర్ మండలానికి చెందిన

## బయో మెడికల్ వ్యర్థాల ప్లాంట్‌లో విదేశీ మద్యం గుట్టురట్టు

7 లో..

- ధ్వంసం చేయాల్సిన మద్యం బాటిళ్ల పక్కదారి.. నలుగురు ఉద్యోగుల అరెస్ట్



నర్సాపూర్ ఫిబ్రవరి 24 ( ప్రజాజ్యోతి): మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని కాగజ్‌మద్దూర్ శివారులో గల మరిడి బయో మెడికల్ వ్యర్థాల శుద్ధి పరిశ్రమ వేదికగా సాగుతున్న విదేశీ మద్యం దందాను ఎక్సైజ్ అధికారులు ఛేదించారు. ధ్వంసం చేయాల్సిన విదేశీ మద్యాన్ని అపహరించి, దాచి ఉంచిన నలుగురు పరిశ్రమ ఉద్యోగులను

# ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు**



మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 24:

ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట్ర సచి వాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లా డుతూ ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరిక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరిక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య పరిక్ష కేంద్రాలకు తరలించా లన్నారు.విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టిసి అధికారులు బస్సులు నడపాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత మెడికల్ పోలీస్, ఆర్టీసీ, ట్రెజరీ, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూసారం పెంపుకు సేంద్రియ ఎరువులే శాశ్వత పరిష్కారం

**మాసాయిపేట రైతు వేదికలో సేంద్రియ వ్యవసాయంపై విస్తృత అవగాహన**

వెల్దుర్తి-మాసాయిపేట్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24 : మాసాయిపేట మండలంలోని రైతు వేదికలో మంగళవారం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వేముల కవిత ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన సహచర అభ్యాసం కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యతపై రైతులకు సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం తునికికి చెందిన శాస్త్రవేత్త డా. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, భూసారం పెంపుకు సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు ఎంతో ఉపయోగకరమని సూచించారు. రసాయనాల వినియోగం తగ్గించి ప్రకృతి స్నేహపూర్వక పద్ధతులు అవలంబించాలని రైతులకు పిలుపునిచ్చారు.అదేవిధంగా ఉద్యాన శాఖ విస్తరణ అధికారి గోవింద్ ఉద్యాన పంటల సాగు విధానాలు, ప్రభుత్వ సబ్సిడీతో అందిస్తున్న వ్యవసాయ పనిముట్ల వివరాలను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాసాయిపేట ఉప సర్పంచ్ పసుల వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి వేముల కవిత, ఆత్మ సిబ్బంది (ఏటీఎం) కిరణ్, పలువురు రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం..సొమ్ము దుర్వినియోగం చేయొద్దు

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**



మెదక్ (ప్రజాజ్యోతి ) అల్లాదుర్గం: ఫిబ్రవరి 24:

ఉద్యోగుల నెలసరి భాగస్వామ్యంతో నగదు రహిత ఆరోగ్య కార్డులు జారీచేయాలని, రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఒక కోటి 20 లక్షల రూపాయల బీమా అందజేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం అల్లాదుర్గం అతిథి గృహ ఆవరణలో యూనిట్ అధ్యక్షులు ధర్మచందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. సాధారణ మరణానికి 60 ఏళ్ల వయసు వరకు 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఉద్యోగికి అందజేయడం వారి సంక్షేమాన్ని కోరుకుంటుందన్నారు, అదే క్రమంలో ఉద్యోగుల నెలసరి భాగస్వామ్యం తో పాటు ప్రభుత్వ భాగస్వామ్యం దుర్వినియోగం కాకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉద్యోగుల ఐకాస అధ్యక్షులు చైర్మన్ కన్వీనర్లుగా మిగతా ఐఏఎస్ ఉన్నతాధికారులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు సభ్యులుగా ట్రస్ట్ ఏర్పాటు చేసి పారదర్శకంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల విశ్రాంత ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్ లో ఉన్న డీఏలు విడుదల చేసి ఫిట్మెంట్ ప్రకటించాలన్నారు. జిల్లాలోని విద్యార్థుల విద్యాభ్యాసనకు, నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నంలో సఫలీకృతం కొరకు, ఉద్యోగుల ప్రయోజనాలతో పాటు ప్రజల ఆకాంక్షలకను గుణంగా జిల్లాను రాజన్న జోన్ నుండి చార్మినార్ జోన్ కు మార్చడానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. జోన్ మార్పు కోసం తగిన కార్యాచరణ రూపొందిస్తు న్నామన్నారు. అనంతరం అల్లాదుర్గ్ యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని జిల్లా కార్యదర్శి మీనికి రాజ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, క్రీడల కార్యదర్శి గోపాల్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు కాయితి సంతోష్, కోశాధికారి లింగప్ప, యూనిట్ సహాధ్యక్షులు అంజయ్య, కోశాధికారి వినీత్, సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.



# రైతులకు సేంద్రియ ఎరువుల పై అవగాహన

**- వ్యవసాయ అధికారి ప్రవంతి**

మనోహరాబాద్, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి ): మండలంలోని పత్తి రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు వ్యవసాయ అధికారులు నిర్వహించారు. మంగళవారం, వ్యవసాయ అధికారులు పత్తి రైతులకు కూచారం, రైతు వేదికలో సేంద్రియ ఎరువులు ఎలా ఉపయోగించాలని అంశంపై రైతులకు అవగాహన నిర్వహించారు. రైతులు భూసార పరీక్షలు నిర్వహించి పొలంలో ఏ పంట పండుతదో భూ పరీక్షల అనంతరం పంటలు వేసుకొని సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసుకోవాలని రసాయనాలు వాడకుండా పంటలు పండిస్తే దిగుబడి వస్తుందని మనోహరాబాద్ మండల వ్యవసాయ అధికారి ప్రవంతి అన్నారు. ఇప్పటికైనా మండల వ్యాప్తంగా రైతులు సేంద్రియ పద్ధతి వాడాలని వీటితో దిగుబడి పంటలు ఎక్కువగా ఉంటాయని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సచిన్, పల అధికారులతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులకు వాహనాలు

**- పెన్షన్ కోసం అప్లికేషన్ అవకాశం కల్పించాలి సిపిఎం పార్టీ బృందం ఉమారతి సబ్ కలెక్టర్ కు విజ్ఞప్తి**



నారాయణఖేడ్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):

వికలాంగులకు వాహనాలు, పెన్షన్ కోసం అప్లికేషన్ అవకాశం కల్పించాలని, సాధారమ్ క్యాంపు సర్టిఫికెట్ఉన్న పెన్షన్ కోసం అప్లికేషన్ తీసుకోవడం లేదని సిపిఎం పార్టీ బృందం ఉమారతి సబ్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నర్సింలు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో ని అన్ని మండలాల్లో చాలామంది వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్ ఉన్న వివిధ మండలాల్లో పెన్షన్ను అప్లికేషన్ తీసుకోవడం లేదని, పై నుండి ఆన్లైన్ కావడం లేదని చెప్తూ కాలం వెలదీస్తున్నారన్నారు. దీంతో వికలాంగులు కుటుంబ సభ్యులు కార్యాలయల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని, కావున తమరు దృష్టి సారించి వికలాంగుల కు పెన్షన్ అప్లికేషన్ అందెవిధంగా మరియు వికలాంగుల పరికరాలు (వాహనాలు) ఇచ్చె విధంగా చూడగలరని కోరారు. దీంతో నాగల్ గిద్ద మండలానికి సంబంధించిన బాధ్యుల ను తీసుకెళ్లి కలెక్టర్ కి కల్పించడంతో అధికారులతో మాట్లాడి బాలుడు స్కూల్ కి వెళ్లే విధంగా వాహనం ఇవ్వాలని వారికి పెన్షన్ అప్లికేషన్ అయ్యేవిధంగా బాధ్యత ఎంపీడీవో విలేజ్ సెక్రటరీ చూడాలని కలెక్టర్ ఆదేశించడం జరిగిందన్నారు. సమస్యపై పరిష్కరించినందుకు తల్లిదండ్రులు కలెక్టర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం ఏరియా కార్యదర్శి రమేష్ నాయకులు గణపతి, శ్రీనివాస్ బాధ్యుడు వారి తల్లిదండ్రులుపాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలి

రాయికోడ్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): మండల కేంద్రమైన రాయికోడు లో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభమయ్యాయని ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్తులు అర్హులైన వారు ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులను నిర్దేశించిన కొలతలను బట్టి చేయాలని వారిని కోరారు. పనులు లేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పడతాయని వారికి తెలిపారు.



# ఆల్ ది బెస్ట్ విద్యార్థులు

**- ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు**

**- బిజెపి నాయకుడు పాలెంకార్ సంతోష్**

**జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ ):**రేపటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులకు బిజెపి నాయకుడు పాలెంకార్ సంతోష్ "ఆల్ ది బెస్ట్ చెప్పారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరు కుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చివారి యొక్క కలలను నిజం చేయాలని వారు ఆకాంక్షించారు. అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.



## రెండో రోజుల శిక్షణ నూతన సర్పంచ్లకు ప్రత్యేక శిక్షణ



**కల్హే ర్. 24.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లా లోని మహిళా ప్రాంగణంలో మంగళవారం రెండో రోజు జిల్లాలోని సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్ మండలాలకు చెందిన సర్పంచ్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ మేరకు పంచాయతీలో సర్పంచ్, సెక్రటరీ బాధ్యతలు, చేపట్టాల్సిన అభివృద్ధి ఈ కార్యక్రమాలపై మాస్టర్ ట్రైనర్లు వివరించారు. నర్సరీ, మొక్కల పెంపకం, అవెన్యూ ప్లాంటేషన్, ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత పంచాయతీకి ఉంటుందని తెలపడం జరిగింది. మండల కేంద్రమైన కల్హేర్.సర్పంచ్ కోడి గంగారం శిక్షణ శిబిరంలో శిక్షకులు వివరిస్తున్న విధివిధానాలపై ప్రత్యేక ఆసక్తి కనపరచడం మరియు విధుల యొక్క కర్తవ్యాన్ని ఎలా నిర్వహించాలి అని అంశంపై పూర్తి అవగాహనను ఉండడాన్ని ప్రభుత్వం మంచి అవకాశం ఇచ్చిందని సర్పంచ్ల యొక్క విధివిధానాలు తెలిపే ప్రత్యేక శిక్షణ కేంద్రం ద్వారా అన్ని రకాల సలహాలు సూచనలు తెలుసుకున్నామని తెలిపారు.

## ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం

**-విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి**

**-కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు**


**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:** వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈ నెల 25-02-2026 నుండి 13-03-2026 వరకు నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం వెల్లడించింది.విద్యార్థులు తప్పనిసరిగా ఉదయం 8:30 గంటలకల్లా కళాశాలకు హాజరుకావాలి. పరీక్ష సమయం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఉంటుంది. ఆలస్యంగా వచ్చే వారికి ఇబ్బందులు కలగవచ్చని అధికారులు స్పష్టం చేశారు.పరీక్షల నిర్వహణకు సంబంధించిన ముఖ్య సూచనలు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ బాల గౌడ్ అందించగా, కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు సూపరింటెండెంట్గా బాధ్యతలు నిర్వహిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.విద్యార్థులు సమయపాలన పాటిస్తూ, అవసరమైన పత్రాలతో పరీక్షకు హాజరై, విజయాన్ని సాధించాలని ప్రిన్సిపాల్ సూచించారు.



# సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాడిన మహత్తర శక్తి ఈశ్వరీబాయి

**- ఇస్మాలప్ప ప్రముఖ న్యాయవాది, మాల మహా నాడు రాష్ట్ర కార్యదర్శి**




**జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ ):** సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాడిన మహత్తర శక్తి ఈశ్వరీబాయి అని ప్రముఖ న్యాయవాది, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి డి. ఇస్మాలప్ప అన్నారు.సోమవారం రంజోల్ గురుకుల బాలికల పాఠశాల, మంగళవారం మండల పరిధిలోని హోతి-కె బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులకు ఈశ్వరి బాయి 35వ వర్ధంతి సందర్భంగా మహనీయుల స్ఫూర్తి అనే శీర్షిక పై వ్యాస రచన కార్యక్రమన్ని పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్మాలప్ప మాట్లాడుతూ..తెలుగు నేలపై పీడిత ప్రజల హక్కులు, అవకాశాల కోసం, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాడిన మహత్తర శక్తి ఈశ్వరీబాయి. సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరి దేహంలో అణువణువునా స్ఫూర్తిని రగిలిస్తున్న రణ నినాదం ఈశ్వరీబాయి అని అన్నారు. ఈశ్వరీబాయి సికింద్రాబాద్లోని చిలకలగూడకు చెందిన బల్లెపు రామస్వామి, రాములమ్మ దంపతులకు 1918వ సంవత్సరం డిసెంబర్ 1న జన్మించారు. ఆమెకు 13వ ఏట పూణేకు చెందిన వైద్యుడితో వివాహం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలుగా పనిచేసి కుల వివక్షకు, బానిసత్వానికి వ్యతిరేకంగా, వెనుక బడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె దశాబ్దాల పాటు చేసిన పోరాటం, ముఖ్యంగా అసెంబ్లీలో ఆమె గొంతు ఎలుగెత్తిన తీరు ఆమెను 'గొప్ప నాయకురాలు అని అన్నారు. తరతరాలుగా బానిసత్వంలో, వెట్టిచాకిరిలో మగ్గుతూ బాధలనుభవిస్తున్న బలహీన వర్గాల ప్రజల అభివృద్ధిని కాంక్షించి ఉద్యమా లలో పాల్గొన్నారని,బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కృషి చేసిందన్నారు. ఈమె 1918 డిసెంబర్ 1వ తేదీన నాటి నిజాం సంస్థానం (నేటి తెలంగాణ రాష్ట్రంలోని) సికింద్రాబాద్ లోని చిలకలగూడలో జన్మించారు. బల్లెపు రాములమ్మ, బలరామస్వామిల కుమార్తె ఈమె. బలరామస్వామి 'నిజాం స్టేట్ రైల్వే శాఖ'లో పనిచేశారు. తను చేసేది చిరుద్యోగ మైనా పిల్లలను కష్టపడి చదివించారు. రామస్వామి, అయినప్పటికి చదువుకునే బాలికలు తక్కువే. అయిన ప్పటికీ కుమార్తె ఈశ్వరీబాయిని విద్యావంతురాలిని చేశారాయన. యస్.పి.జీ. మిషనరీ పాఠశా లలో ప్రాథమిక విద్యను, కీస్ హై స్కూలులో మాధ్యమిక విద్యను అభ్యసించారు అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. **- విద్యార్థులు ఈశ్వరి బాయి లాంటి మహనీయుల స్ఫూర్తి తో ముందుకు సాగాలి సురేఖ హోతి- కె బాలికల గురుకులం ప్రిన్సిపాల్:**ఈ కార్యక్రమంలో హోతి-కె బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు జెట్టి ఈశ్వరి బాయి స్ఫూర్తి తో ముందుకు సాగాలని, ఎన్ని ప్రతికుల పరిస్థితులు ఎదురైనా దీటుగా ఏదురొడ్డి మహిళా హక్కుల సాధనకై కృషి చేసిందని విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి సమాజంలో ఉన్నత స్థానం లో ఉండాలని నేను కూడ ఇలాంటి మహనీయుల స్ఫూర్తి తోనే చదువుకొని ఉన్నత స్థానం లో విధులు నిర్వర్తిస్తున్నని అన్నారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు న్యాయవాది చందు మార్వల్, జర్నలిస్టులు, శ్రీనివాస్,చెందు కుమార్, మహేందర్, హోతి- కె గురుకుల పాఠశాల అధ్యాపకులు నారాయణ రెడ్డి, ఉపాధ్యాయు లు రామ దేవి, కవిత, రంజోల్ గురుకుల ప్రిన్సిపాల్ కె. సృజన, షామా అంజుమ్, ఉపాధ్యాయులు సోనీ,ప్రసన్న లక్ష్మి, శ్రీదేవి, కె మంజుల, విద్యార్థుల పాల్గొన్నారు.

# క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్, ప్రమాద భీమా లను స్వాగతిస్తున్నాం

**ఉద్యోగుల చందా రూ1000 మించకుండా ఉండాలి**

**పెండింగ్ డిఎలు, బిల్లులు, పీఆర్సీ సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల చేయాలి టిఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కమిటీ**

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రమాదంలో మరణిస్తే రూ. 1.2 కోట్లు భీమా పరిహారం మరియు సహజ మరణానికి 60 ఏళ్ల వరకు ఉద్యోగులకు రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ ప్రయోజనం అందించే ఉద్యోగుల ప్రమాద భీమా పథకం మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతకు లిక్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ (ఇుహా) అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలపడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ స్వాగతించిందన్నారు.క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ (ఇుహా) అమలుకు ప్రభుత్వ ఉద్యోగులు తమ బేసిక్ పే నుంచి 1.5 శాతం వాటాగా చెల్లిస్తే, అంతే సమాన మొత్తంలో ప్రభుత్వం మ్యాచింగ్ వాటా చెల్లిస్తుందన్నారు.ఉద్యోగుల చందాను రూ 1000 కి మించకుండా చూడాలని జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కె.అశోక్ , బి.సాయిలు కోరారు. అదేవిధంగా పిఆర్సీ, పెండింగ్ డిఎలు, పెండింగ్ బిల్లులు, సర్వీసు రూల్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




# శ్రీ రాచన్న స్వామిని దర్శించుకున్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

**జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ ) :** నియోజకవర్గ కోహీర్ మండలం బడంపేట గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత రాచన్న స్వామి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవశీ సందర్భంగా మంగళవారం ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఇఓ, ఆలయ సిబ్బంది వై.నరోత్తం ని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువా, పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, శివకుమార్, చెంగల్ జైపాల్, ఆలయ మాజీ చెర్మెన్ శివరాజ్ స్వామి, శివమూర్తి స్వామీ, మఠం సిద్దయ్య స్వామి, ప్రతాప్ రెడ్డి, ఆర్. వీరన్న, సుధాకర్, విజయ్ కుమార్, ఆలయ ఇఓ శివ రుద్రప్ప, జి.బుజంగం, రాంచంద్రప్ప, మిథున్ రాథోడ్, తదితరులు ఉన్నారు.



# తిమ్మాపూర్ మల్లన్న జాతరలో ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక పూజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:** శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఘనంగా జరుగుతున్న మల్లన్న జాతర ఉత్సవాల్లో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ జాతర కార్యక్రమానికి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి,పులిమామిడి నవీన్ గుప్తా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మల్లన్న స్వామి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ,మల్లన్న స్వామి కృపతో మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని,పాడి పంటలతో గ్రామాలు అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం,గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం భక్తులతో కలసి జాతర వేడుకల్లో పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో



నెలకొన్న పలు అభివృద్ధి అంశాలపై నాయకులు చర్చించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్,తిమ్మాపూర్ నాయకులు అశోక్ గౌడ్,రమేష్,అంజా గౌడ్,వీరస్వామి,కమలయ్య గారి వెంకటేష్,ఇసారపు రాజు గౌడ్,గ్రామ పెద్దలు,మల్లన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్ నవీన్

**- త్వరలోనే చర్యలు... కలెక్టర్ రాహుల్ రాజ్ హామీ**

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ని వారి ఛాంబర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డితో శివ్వంపేట మండలం పెద్ద గొట్టిముక్కుల గ్రామ సర్పంచ్ యం.నవీన్ మర్యాదపూర్వకంగా కలిసి పలు గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇటీవల మంచి మెజారిటీతో గెలుపొందిన సర్పంచ్ నవీన్ ని అభినందించి శాలువాతో సన్మానించారు.గ్రామ అభివృద్ధి కోసం తీసుకొచ్చిన సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన,అతి త్వరలోనే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు



తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామానికి సంబంధించిన ఏ సమస్య ఉన్నా తప్పకుండా సహకరిస్తానని స్పష్టం చేశారు.అలాగే గ్రామాన్ని సందర్శించాలిందిగా సర్పంచ్ నవీన్ ఆహ్వానించగా,సమయం చూసుకుని తప్పకుండా గ్రామానికి వస్తానని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్లాడి ఆంజనేయులు,వార్డు సభ్యులు బేరి సాయికుమార్,కాళ్ల హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి ఎ ఐ ఎస్ ఎస్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పూర్తిస్థాయిలో పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఎ ఐ ఎస్ ఎస్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైనదన్నారు.ఈ పరీక్షల్లో ఎలాంటి అవ్యవస్థలు, ప్రశ్నాపత్రాల లీకులు, కేంద్రాలలో మౌలిక వసతుల లోపాలు చోటుచేసుకోకుండా విద్యాశాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ప్రత్యేకంగా పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయం, కూర్చోవడానికి ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ బలపరచాలని సూచించారు.అలాగే నకిలీ చర్యలను అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటూనే, నిరపరాధ విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని దత్తు రెడ్డి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా పరీక్షల సమయంలో విద్యార్థులకు యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసే కళాశాలపై అది కారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధికోసం కృషి చేసే నాయకులకు కష్టసుఖాల్లో తోడుంటా గుజ్జపు మచ్చేందర్

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):** బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే నాయకులకు,కార్యకర్తలకు కష్టసుఖాల్లో తోడుంటా నాని గుజ్జపుమచ్చేందర్తెలిపారు. మంగళవారంనారాయణఖేడ్ పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మానూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ మన్నన్ కి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో



రుద్రారం మాజీ సర్పంచ్ ప్రభాకర్,నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నమ్లిమేట్ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,నాగల్గిద్దా మండల మాజీ వైస్ ఎంపీపీ పండరి

ఘనంగా జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుజ్జపు మచ్చేందర్ సన్మానించారు.బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన కోసం తన వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, సంగారెడ్డి జిల్లా సాగర సంగం గౌరవ అధ్యక్షులు కృష్ణాపూర్ మాజీ ఎంపిటీసీ అంజయ్య సాగర్,నారాయణఖేడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు యాదవ్,కంగ్టి మండలం బి ఆర్ ఎస్ పార్టీఅధ్యక్షులు గంగారాం,ర్యాలమడుగుమాజీ ఎంపిటిసి అర్జ్యానాయక్,కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు పటేల్,బోరంచ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సంగారెడ్డి,జి ఎం ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి,యువ నాయకులు సందీప్, సాయిలు,పవన్ కుమార్,మోహన్ , కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

**- చీఫ్ సూపర్డెంట్ శ్యామ్ రావు**

**అల్లాదుర్గం ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుండి



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరగనున్నాయని ఎగ్జామ్స్ చీఫ్ సూపర్డెంట్ శ్యామ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్విజిలేటర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 347, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 233 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు అన్ని పూర్తయినట్లు తెలిపారు. నిర్ణీత సమయంలో గా విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపార్టుమెంటల్ అధికారి జరీన బేగం పాటు ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

# పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 24:** మండల పరిధిలోని కుసంగి గ్రామంలో రైతు సంఘం సీఈఓ వెంకటేశం ఆధ్వర్యంలో పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఐ సి ఐ సి



ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు సంఘ సభ్యులకు హార్వెస్టర్, బేలర్, ట్రాక్టర్ ను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ అధికారి రాంప్రసాద్ మాట్లాడుతూ.. రైతులు కలిసి ఉంటే సంఘం బలోపేతానికి ఫౌండర్లు ముందుకు వస్తారన్నారు. పంటల సాగుపై పూర్తి అవగాహన కలిగి ఉండి చిరుధాన్యాలు సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో ఐ సి ఎం ఆర్,- ఐ ఐ ఎం ఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ శ్రీనివాస బాబు, సీనియర్ సైంటిస్ట్ సంగప్ప, రీసెర్చ్ అసోసియేట్ రఫీ, ఐసిఐసిఐ డెవలప్మెంట్ అధికారి శ్రీలత సిసిల్ల, రైతు సంఘం అధ్యక్షులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల పట్ల దాతృత్వం

**చాటుకున్న మెదక్ డిపిఆర్ ఓ**

**కె. రామచంద్రరాజు**





**మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 24:** మెదక్ జిల్లా కేంద్రంలో ఉదయం స్టేడియం వద్ద క్రికెట్ ప్రాక్టీస్ నెట్ నందు దురదృష్టవశాత్తు చిక్కుకొని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న అడవి కుందేలు పిల్లను ఉదయం వాకింగ్ లో భాగంగా అటుగా నడిచి వెళు న్న డిపిఆర్ ఓ కె.రామచంద్ర రాజు, మెదక్ పశువర్ధక శాఖ డాక్టర్, ఎండి కాజా సలావిద్దీన్, ఏపీఆర్ఓ బాబురావు లు గమనించడం జరిగింది .వెంటనే స్పందించిన డి పి ఆర్ ఓ చలించిన హృదయంతో మానవీయ కోణంలో వెంటనే దానిని రక్షించి మెదక్ పశువర్ధక డాక్టర్ వద్దకు తీసుకువెళ్లగా చికిత్స అందించారు . ప్రస్తుతం అది కోలుకున్నది.ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడు తూ పశుపక్షాదులు మూగజీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని వేసవి తాపాన్ని తట్టుకోలేక తాగునీటి కోసం చెలిమలు, ఇండ్ల వద్ద కుళాయిలు గోలే లు వద్దకు జంతువులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు వాటికి ఎటువంటి హాని తలపెట్టకుండా ఉండాల న్నారు. మూగ జీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉంటే ఆ భగవంతుని కరుణా కటాక్షాలు మనకు సిద్ధిస్తాయని ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రతి ఒక్కరు మూగజీవాలను పరిరక్షించా లని చెప్పారు.

# పెద్ద గొట్టిముక్కలలో శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:**శివ్వంపేట మండలం పెద్ద గొట్టుముక్కుల గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,బీసీ నాయకులు బండారి గంగాధర్,హాజరై శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మల్లికార్జున స్వామి కృపతో మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,గ్రామాలు పాడి పంటలతో తులతూగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలో స్థానిక సర్పంచ్ నవీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం యాదవ్,సీనియర్ నాయకులు రాధాకృష్ణ,యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# బయో మెడికల్ వ్యర్థాల ప్లాంట్‌లో విదేశీ మద్యం గుట్టురట్టు

**- ధ్వంసం చేయాల్సిన మద్యం బాటిళ్ల పక్కదారి.. నలుగురు ఉద్యోగుల అరెస్ట్**






**నర్సాపూర్ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని కాగజ్‌మద్దూర్ శివారులో గల మరిడి బయో మెడికల్ వ్యర్థాల శుద్ధి పరిశ్రమ వేదికగా సాగుతున్న విదేశీ మద్యం దందాను ఎక్సైజ్ అధికారులు ఛేదించారు. ధ్వంసం చేయాల్సిన విదేశీ మద్యాన్ని అపహరించి, దాచి ఉంచిన నలుగురు పరిశ్రమ ఉద్యోగులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ. 40 లక్షల విలువైన నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. మెదక్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్‌మద్దూర్ గ్రామ సమీపంలోని మరిడి పరిశ్రమలో ఆసుపత్రులకు చెందిన వ్యర్థాలను ధ్వంసం చేస్తుంటారు. దీనితో పాటు ఎక్సైజ్ శాఖ వివిధ సందర్భాల్లో పట్టుకున్న గంజాయి, అక్రమ మద్యం, విదేశీ మద్యం బాటిళ్లను కూడా ఇక్కడే నాశనం చేస్తుంటారు. గత నెలలో హైదరాబాద్‌లో భారీగా పట్టుబడిన విదేశీ మద్యాన్ని ధ్వంసం చేసే నిమిత్తం అధికారులు ఈ పరిశ్రమకు తరలించారు. అయితే, ఇక్కడ పని చేస్తున్న నలుగురు అభయ్ కుమార్, షేక్ నాగుల్ మీరా, కుమార సాయి, రాజేష్ పథకం ప్రకారం ఆ మద్యం బాటిళ్లను ధ్వంసం చేయకుండా రహస్యంగా దాచిపెట్టారు. **నిఘా పెట్టిన అధికారులు:-** నిందితులు దాచిన మద్యాన్ని రోజూ కొంత మేర సేవిస్తూ విలాసంగా గడుపుతున్నారు. దీనిపై నమ్మదగిన సమాచారం అందుకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మంగళవారం పరిశ్రమపై మెరుపు దాడి చేశారు. ఈ తనిఖీల్లో సుమారు 783 విదేశీ మద్యం బాటిళ్లు (587 లీటర్లు) లభ్యమయ్యాయి. వీటి మార్కెట్ విలువ సుమారు 40 లక్షలు ఉంటుందని అధికారులు వెల్లడించారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న అధికారులు, నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ తెలిపారు. ఈ దాడుల్లో నర్సాపూర్ డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్కురఘునందన్ రావు వ్యతిరేక ఓటు మాత్రమే అది బీసీ వ్యతిరేకం అన్న మాట సుద్ధ అబద్ధం

**- ఎంపీ దిష్టిబొమ్మల దగ్ధం దురదృష్టకరం**



**ప్రజా జ్యోతి రామాయంపేట ఫిబ్రవరి 24:**మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇస్నాపూర్ లో జరిగిన సంఘటనలో మా ఎంపీ రఘునందన్ రావు పై సోషల్ మీడియాలో మరియు దిష్టిబొమ్మల దగ్ధం అనేది దురదృష్టకరం బాధాకరం ఈ విషయాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం . భారతీయ జనతా పార్టీ మా సామాజిక వర్గమైన ముదిరాజులకు గత అసెంబ్లీ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లను ఇచ్చి గౌరవించిన పార్టీ భారతీయ జనతా పార్టీ ఆ ఇస్నాపూర్ లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాత్రమే మా ఎంపీ గారు ఓటు వేయడం జరిగింది . భారతీయ జనతా పార్టీ యొక్క జాతీయ పాలసీ కూడా ముక్తు కాంగ్రెస్ అందుకే మేము కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఓటు వేసామే గాని నీలం మదుకు కాదన్న విషయాన్ని మర్చిపోవద్దు . ఈరోజు సోషల్ మీడియా వేదికగా బీసీలకు అన్యాయం చేసిండు రఘునందన్ రావు అని మాట్లాడాలని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది ఇస్నాపూర్ లో కూడా బీసీ బిడ్డ అయిన యాదవ సామాజిక వర్గానికి ఓటు వేయడం జరిగింది ఒక బీసీ సామాజిక వర్గానికి సంబంధించిన వారికి మాత్రమే మా ఎంపీ రఘునందన్ రావు ఓటు వేయడం అనేది జరిగిన బీసీ వ్యతిరేక అని మాట్లాడడం సిగ్గుచేటు బీసీల పక్షాన ముదిరాజుల పక్షాన సిద్దిపేటలో జరిగిన ముదిరాజ్ మహాసభలో దుబ్బాక మరియు రామాయంపేట మెదక్ లో జరిగిన ముద్రాజ్ సభల్లో అనేకసార్లు బీసీల్లో ముదిరాజులు చాలా వెనుకబడి ఉన్నారు ఆర్థికంగా కూడా చాలా వెనుకబడ్డారు మీరు రాబోయే రోజుల్లో మీ పెద్ద సామాజిక వర్గం మీది మీరు రాబోయే రోజుల్లో ఎంపీటీసీలుగా సర్పంచులుగా జెడ్పిటిసిలుగా ఎక్కువ మంది గెలవాలని ఆశించిన వ్యక్తి ఎంపీ రఘునందన్ రావు మాతో కూసోని మాట్లాడినప్పుడు చాలా సందర్భాల్లో కూడా బీసీల్లో ముదిరాజులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసిన వ్యక్తి మా ఎంపీ రఘునందన్ రావు ముదిరాజుల పట్ల సానుకూలంగా ఉండి ముద్రాజులను ప్రోత్సహించడంలో ముందుండే వ్యక్తి మా ఎంపీ ఈ మధ్యకాలంలో ముదిరాజ్ సామాజిక వర్గం ఎక్కువగా భారతీయ జనతా పార్టీని సమర్థిస్తూ సర్పంచులుగా కౌన్సిలర్లుగా పోటీ చేసిన సామాజిక వర్గం ముదిరాజులు ఈ విషయాన్ని తట్టుకోలేక కాంగ్రెస్ బిఆర్ఎస్ లు ఒక దుర్బుద్ధితో బిజెపికి ముదిరాజులను దూరం చేయాలనే చెడ్డ ఆలోచనతో ఈ పన్నాగం పని సోషల్ మీడియా వేదికగా ఎంపీ ని అడ్డం పెట్టుకొని బిజెపి పై నిందలు వేయడం అనేది సరైన విధానం కాదు భారతీయ జనతా పార్టీ ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఉంది ఆ ఇస్నాపూర్ చైర్మన్ ఎన్నికల్లో మా ఎంపీ కాంగ్రెస్కు వ్యతిరేకంగా మాత్రమే ఓటు వేశాడు కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధు ఉంటే ఉంటే మేమెందుకు ఓటేస్తాం నీలం మధు ఏమైనా మా పార్టీకి సుప్రీమా ఆయన చెప్పినట్టు మేమెందుకు వింటాం ఆయన కాంగ్రెస్ పార్టీ మేం బిజెపి పార్టీ బిజెపి పార్టీని నిందించడం అనేది సరైన విధానం కాదు ఒక్క విషయాన్ని మాత్రం మర్చిపోవద్దు . మీరు బీఆర్ఎస్ లో ఉండి ఎమ్మెల్యే టికెట్ కోసం కొట్లాడినప్పుడు కేసీఆర్ను కేటీఆర్ ను ఒదించి కొట్లాడినప్పుడు మీరు ఆ పార్టీలోనికి లో నుండి బయటకు వచ్చినప్పుడు మా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ గారు పెద్ద మనుషులను పంపి నిన్ను ఆహ్వానించడం కూడా జరిగింది నువ్వు ఇబ్బంది పడ్డప్పుడు భారతీయ జనతా పార్టీ నీకు అండగా నిలబడ్డది ఈ విషయాన్ని కూడా నువ్వు మర్చిపోయి కేవలం ఆ చైర్మన్ విషయంలో ఈ విధంగా ప్రవర్తించడం అనేది మంచి పద్ధతి కాదు రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీకి మొదటి నుంచి ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్ మేము సమర్థించే ప్రసక్తే లేదు అనవసరంగా మా ఎంపీ ని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం ఇది మంచి సాంప్రదాయం కాదు కేవలం నీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న నిన్ను సమర్థిస్తే మేం మంచోళ్ళం అవుతాం ఇదేనా మీ ఆలోచన మేం భారతీయ జనతా పార్టీలో ఉన్నాం మా పార్టీ మాది గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీలో 8 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి గౌరవించిన పార్టీ భారతీయ జనతా పార్టీ ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు ముదిరాజులను పట్టించుకున్న పాపాన పోలేదు ముదిరాజులను అక్కున చేర్చుకొని ముదిరాజుల అభివృద్ధి కోసం పాటుపడుతున్న పార్టీ భారతీయ జనతా పార్టీ మా మనగడం కోసం విశేష కృషి చేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ మా భారతీయ జనతా పార్టీ ఎంపీ శ్రీ రఘునందన్ రావు గారు కాంగ్రెస్కు మాత్రమే వ్యతిరేకంగా ఓటేశారు కానీ వ్యక్తికి కాదన్న విషయాన్ని మీరు మర్చిపోవద్దు . అనవసర రాద్ధాంతాలు సృష్టించి పార్టీని బదనాం చేయడం మా ఎంపీ ని బదనాం చేయడం ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరైన పద్ధతి కాదు రాజకీయాల్లో ఇవన్నీ మామూలే ఇటువంటి అన్ని తట్టుకొని నిలబడగలిగితేనే మనం నాయకుల మాముతాం అన్న విషయాన్ని మీకు మర్చిపోయినట్టున్నారు అవగాహన లేనట్టుంది దయచేసి దీన్ని తప్పుగా భావించవద్దు అనవసరంగా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని ఇచ్చి తప్పుడు భాషతో మాట్లాడడం ఇష్టం వచ్చినట్టు మాట్లాడమనేది సరైన విధానం కాదు ఇది పోతే ఇంకోటి వస్తది మనకు తప్పుడు మాటలు మాట్లాడితే మనం ఇబ్బందుల వాడతాం మన సామాజిక వర్గం కూడా చెప్పుకోలేని స్థితిలోకి వెళ్తుంది మీ ఒక్కరి కోసం అనవసరంగా అందరిని బలిదానం చేయొద్దని కోరుతున్నాం మీకు తెలుసు కాంగ్రెస్ పార్టీకి తెలుసు భారతీయ జనతా పార్టీ ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్కు వ్యతిరేకంగా పోరాడుతుంది ఎన్నికల్లో అవకాశం వచ్చినప్పుడు పూడగొట్టడానికి ప్రయత్నం చేస్తుంది అదే పద్ధతిలో మా ఎంపీ రఘునందన్ రావు గారు ఓటేశారు కానీ వేరే దురుద్దేశంతో వేసింది కాదు దయచేసి ఆలోచించాలని కోరుతూ మా ఎంపీపై చేస్తున్న ఆరోపణలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ ఉంది .

# శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహా స్థాపన మండప నిర్మాణ పూజా కార్యక్రమం



**జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ ఆశ్రమంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట నిమిత్తము నూతంగా నిర్మిస్తున్న మండప నిర్మాణానికి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పండపం పూర్తిగా టేకు కట్టెను ఉపయోగించి అద్దాల మేడను నిర్మించుటకొరకు మంగళ వారం ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, శ్రీశ్రీ1008 మహామండలేశ్వర్ డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో మరియు వేదం పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఇట్టి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఇట్టి కార్యక్రమంలో కాంట్రాక్టర్ సామాజిక నాయకులు రాజు పటేల్, కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు,ట్రస్ట్ సభ్యులు అల్లాడి వీరేశం, నర్సింలు, మన్నె మల్లేశం మరియు పండితులు మరియు గ్రామ పెద్దలు నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో

## చిన్నగొట్టిముక్ల ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష సామాగ్రి,ప్యాడ్ల పంపిణీ

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:** శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పరీక్ష సామాగ్రి,ప్యాడ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి.ఈ. రాజనర్సు సహకారంతో సుమారు 40 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన పెన్నులు,ప్యాడ్లు, ఇతర విద్యా సామాగ్రి అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి బుచ్చా నాయక్ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్రస్ట్ వారు అందించిన సహాయం ఎంతో ఉపయోగకరమని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్కు దోహదపడే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో




ఎంఈఓబుచ్చానాయక్,ఉపాధ్యాయులుఇందుమతి,జి.వి.సుబ్బారెడ్డి,రాజేందర్‌రెడ్డి,నారాయణగౌడ్,సత్యనారాయణ,సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు సమగ్ర చర్యలు అవసరం

స్థానిక సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:** శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లోఅన్నప్రాశనశ్రీమంతంకార్యక్రమాలునిర్వహించారు.గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింహులు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.అదేవిధంగా ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు మాట్లాడుతూ,,సమాజంలో ఇంకా కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్న బాల్యవివాహాలు చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని అన్నారు,18 సంవత్సరాలు నిండని బాలికలకు,21 సంవత్సరాలు నిండని బాలురకు వివాహం చేయడం చట్టపరంగా నేరమని తెలిపారు.బాల్యవివాహాలవల్ల చిన్నారుల ఆరోగ్యం,విద్య,మానసిక అభివృద్ధి తీవ్రంగా ప్రభావితం అవుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ముఖ్యంగా బాలికలు తక్కువ వయస్సులో గర్భం దాల్చడం వల్ల ప్రాణాపాయం,రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు అని అలాగే చదువు మధ్యలోనే ఆగిపోవడం వల్ల వారి భవిష్యత్తు అవకాశాలు కోల్పోతున్నారు.ప్రభుత్వం బాల్యవివాహాల నివారణకు పలు చట్టాలు అమలు చేస్తోంది. బాల్యవివాహం జరిపించిన తల్లిదండ్రులు,పురోహితులు మరియు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. గ్రామస్థాయిలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా



వర్కర్లు,పాఠశాల ఉపాధ్యాయులు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.సమాజంలో మార్పు తీసుకురావాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యను ప్రాధాన్యంగా ఇవ్వాలని,బాల్యవివాహాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు, అనుమానాస్పదంగా బాల్యవివాహం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలనిసూచించారు.బాల్యవివాహాల నిర్మూలనతోనే బాలికలకు సురక్షితమైన, సుస్థిరమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత,పిల్లల తల్లులు,గ్రామ మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చండి గ్రామంలో మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు

యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





శివ్వంపేట మండలం చండి గ్రామంలో ఆదివారం నుండి మల్లన్న జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి,అంగరంగ వైభవంగా ఘనంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆదివారం రోజున గంగకు పోవుట, సోమవారం మల్లన్న కళ్యాణం, మంగళవారం నాగవెల్లి,బుధవారం ఎల్లమ్మ బోనాలు,ఒగ్గు కథలు,ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు,యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు ఎంచర్ల మల్లేష్ యాదవ్,ఎంచర్ల ఆంజనేయులు యాదవ్,ఎంచెర్ల రాజశేఖర్ యాదవ్,అల్లం రమేష్ యాదవ్,రాజ్యం ఆంజనేయులు యాదవ్,చిందిగారి మల్లేష్ యాదవ్,అల్లం రమేష్ యాదవ్,ఎంచెర్ల రాములు,రాజ్యం నర్సింలు,రాజ్యం ఆంజనేయులు,రాజ్యం హనుమంతు యాదవ్,గ్రామస్తులు,గ్రామ పెద్దలు యువకులు,మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత

**మునిపల్లి ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి:** శ్రీ నీలి వెంకటేశం గారి జ్ఞాపకార్థం తన కుమారులైన నీలి లక్ష్మణ్ అండ్ బ్రదర్స్ పాఠశాలల్లో ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మా నాన్న గారు శ్రీ నీలి వెంకటేశం గారి జ్ఞాపకార్థంమా జీవితానికి మార్గదర్శకుడిగా నిలిచి, సద్గుణాలు మరియు సేవా భావాన్ని మాకు నేర్పిన మా ప్రియ తండ్రి శ్రీ నీలి వెంకటేశం పుణ్యస్మరణార్థంగా మునిపల్లి మండలంలోని క్రింది పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేయడం జరిగింది.కే జి బి వి తాటిపల్లి.జడ్ పి హెచ్ ఎస్ తాటిపల్లి,జడ్ పి హెచ్ ఎస్ అంతారం ,జడ్ పి హెచ్ ఎస్ పెద్ద చెల్మెడ,జడ్ పి హెచ్ ఎస్ బుధేర .జడ్ పి హెచ్ ఎస్ పెద్దగోపులారం.విద్యే మనిషికి నిజమైన సంపద" అని ఎప్పుడూ చెప్పే మా నాన్నగారి ఆశయాలను స్మరించుకుంటూ, ప్రతి విద్యార్థి ధైర్యంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ చిన్న సహాయాన్ని అందించాము.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భీమ్ సింగ్ మరియు మండల నోడల్ ఆఫీసర్ భాస్కర్ మరియు కంకోల్ ప్రధానోపాధ్యాయులు తుకారం మరియు టి పి టి యాప్ మండల ప్రధాన కార్యదర్శి సంతోషమ్మ పాల్గొనడం జరిగింది.



## జాతీయ అధ్యక్షుడు మల్లేశంకి ఘన సన్మానం

**మెదక్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 24 :** నూతనంగా జాతీయ అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన సుంకరి మల్లేశంకి సంగారెడ్డి బిఎంఎస్ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆత్మీయ సన్మానం చేశారు.ఒడిస్సా రాష్ట్రంలోని పూరీలో ఈనెల 6 నుండి 8 వరకు జరిగిన భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ మహాసభలలో ఒరిస్సా రాష్ట్రంలోని పూరి నగరంలో జరిగిన బిఎంఎస్ జాతీయ మహాసభలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుంకరి మల్లేశంని భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే బి.రాజిరెడ్డిని అఖిల భారతీయ మజ్దూర్ సంఘ్ లీగల్ సెల్ సహ ఇంచార్జ్ గా నియామకం అయినందున , మెదక్ జిల్లా బి ఎం ఎస్ కమిటీ తరపున సంగారెడ్డి లో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బి ఎం ఎస్ అధ్యక్షుడు వడ్ల నర్సింలు,జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్ల నర్సింలు,జిల్లా జాయింట్ సెక్రటరీ కుంట రాజ్ కుమార్ లు వారిని కలిసి అభినందనలు తెలియజేసి సన్మానం చేశారు.




## జోగిపేట మున్సిపల్ చైర్మెన్ ను సన్మానించిన జర్నలిస్ట్ నాయకులు

**అందోలు, ఫిబ్రవరి24, (ప్రజాజ్యోతి):** అందోలు- జోగిపేట మున్సిపల్ చైర్మెన్ గా ఎన్నికైన యస్.కృష్ణారెడ్డి కి మంగళవారం జోగిపేట లోని వారి స్వగృహంలో టి యు డబ్ల్యు జె (ఐ జేయు) జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఘనముగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ యస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని జోగిపేట పట్టణ అభివృద్ధికి మీవంతు సహాయ సహకారాలు వుండాలి. మీ సలహా సూచనలతో పట్టణ అభివృద్ధి చేసుకుందాం అని జర్నలిస్టులతో అన్నారు. జోగిపేట పట్టణాన్ని పారిశుధ్యమైన పట్టణంగా, జిల్లాలోనే ఆదర్శవంతమైన మున్సిపల్ గా తీర్చిదిద్దడమే తన ధ్యేయం అని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం పట్టణాన్ని సర్వాంగ సుందరముగా తీర్చిదిద్ది పట్టణ రూపురేఖలు మారుస్తానని అన్నారు. ప్రజా సేవకై నిరంతరము అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్రమములో మాజీ కో ఆప్షన్ మెంబర్ అల్లే శ్రీకాంత్ , యూనియన్ జిల్లా కార్యదర్శి ఆనంద్ వర్ధన్, ఆందోల్ నియోజక వర్గ అధ్యక్షులు భూమయ్య, ఆందోల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిపల్లి యాదగిరి, ఆందోల్ మండల అధ్యక్షుల అల్లే మహేష్, టేక్మల్ అధ్యక్షులు ధనుంజయ్, నర్సింలు, ఉల్వల రాజు, నాయకులు రాజేందర్, సుమన్, అశోక్, లాయక్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ యువకులకు ప్రభుత్వం ద్వారా చేయూత కొరకు దరఖాస్తుల ఆహ్వానం

## మైనార్టీ కార్పొరేషన్ అధికారి జి అంబదాస్

**కల్వ్ ర్ 24.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి:** మైనారిటీ నిరుద్యోగ యువకులకు (పురుషులు) తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ పథకలకు దరఖాస్తులు ఆహ్వానం – చివరి తేది 01-03-2026సంగారెడ్డి, ఫిబ్రవరి 20: జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి శ్ జి. అంబాదాస్ రాజేశ్వర్ గారు ఒక ప్రకటనలో, తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ సపోర్ట్ స్కీమ్ క్రింద మైనారిటీ (ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ) నిరుద్యోగ యువకుల ఆర్థిక స్థితిని బలోపేతం చేసి స్వయం ఉపాది కల్పించుటకు తెలంగాణ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినది. ఈ పథకం కింద ఎంపికైన అర్హులైన మైనారిటీ నిరుద్యోగ యువకులకు ఈ స్కూటర్ అందజేయబడును. ఒక ఈ-స్కూటర్ ధర రూ. 1,50,000/- కాగా, అందులో 80% సబ్సిడీగా రూ. 1,20,000/- కార్పొరేషన్ ద్వారా మంజుదు చేయబడును. అభ్యర్థి కేవలం 20% అంటే రూ. 30,000/- మాత్రమే చెల్లించవలెను.

**ఈ స్కూటర్ పథకం అర్హతలు:** అభ్యర్థి మైనారిటీ వర్గానికి చెందినవారు కావాలి.. ఆధార్ కార్డు, రేషన్ కార్డు చిరునామా ధృవీకరణకు తప్పనిసరి. వయస్సు 21 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలి.. కనీసం విదో తరగతి ఉత్తీర్ణత. కుటుంబంలో ఒకరికి మాత్రమే ఆర్టీఏ జారీ చేసిన డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. ఉబెర్ / రాపిడో/ ఓలా వంటి సర్వీస్ ప్రొవైడర్లతో పని చేస్తానని స్వీయ ప్రకటన వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలకు రూ. 1,50,000/- లోపు, పట్టణ ప్రాంతాలకు రూ. 2,00,000/- లోపు ఉండాలి. ఈ-స్కూటర్ కార్పొరేషన్ హైపోతెకేషన్లో ఉండును.

గత 5 సంవత్సరాలలో కార్పొరేషన్ పదకాల ప్రయోజనం పొందలేదని స్వీయ ప్రకటన.

లో డ్రైవింగ్ లైసెన్స్ పై ఎటువంటి కేసులు ఉండకూడదు. ఆన్లైన్ దరఖాస్తులు పోర్టల్లో 01-03-2026 లోపు సమర్పించవలెను. అనంతరం దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, (ముస్లిం కాని మైనారిటీలకు కుల ధృవీకరణ పత్రం), చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్ సైజు ఫోటో, పాన్ కార్డు, విదో తరగతి సర్టిఫికెట్లను సంబంధిత ఎంపీడీఓ /మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి సమర్పించవలెను.

# పురపాలక తొలిరోజు సమావేశంలో గందరగోళం

## -కలిసికట్టుగా అందరూ పని చేసుకోవాలి - పట్టణ అభివృద్ధికి దృష్టి పెట్టాలని ఎం పి సురేష్ సెట్కార్ సూచన




**జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ ):** పట్టణ పురపాలక సంఘ పరిధిలో గలగెలిచిన తొలి కౌన్సిల్ సమావేశం మంగళ వారం ఉత్కంఠభరితంగా జరిగింది. 12వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ తంజీం తన వార్డు సమస్యలను చైర్మన్ యునూస్ కు వివరించడంతో, కాంగ్రెస్ కౌన్సిలర్ మహమ్మద్ నజరుద్దీన్, బీ ఆర్ ఎస్ కౌన్సిలర్ తన్జీమ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. నజరుద్దీన్ 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో వార్డులు అభివృద్ధి చెందలేదని, నిధులు ఎక్కడికి పోయాయనికాంగ్రెస్ కౌన్సిలర్ నజరుద్దీన్ ప్రశ్నించారు. వాగ్వాదం తీవ్రత పెరగడంతో ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ మధ్యస్థుడిగా వ్యవహరించి పరిస్థితిని శాంతింపజేశారు. పార్టీ భిన్నతలను మాను కుని పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ దృష్టి పెట్టాలని చైర్మన్ యునూస్ కు ఎం పి సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో దశరథ్, మున్సిపల్ కమిషనర్ జేతురాం నాయక్, వైస్ చైర్మన్ శిరీష్ సురేంద్ర రెడ్డి వివిధ వార్డ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ హైస్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

## మాజీ సర్పంచ్ బుద్ధ స్వర్ణలత భాగ్యరాజ్




**తూప్రాన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో విద్యా సేవకు మరో మంచి ఉదాహరణ నిలిచింది. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో మాజీ సర్పంచ్ బుద్ధ స్వర్ణలత భాగ్యరాజ్ మంగళవారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్లో 85 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తే గ్రామ భవిష్యత్తు అన్న భావనతో ప్రతి సంవత్సరం పరీక్షల సమయంలో అవసరమైన సామగ్రిని అందించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతిలో 550 మార్కులపైగా సాధించిన విద్యార్థులకు రూ. 2000 నగదు బహుమతి ప్రకటించి మరింత ప్రోత్సాహం ఇచ్చారు. ఈ చిన్న సహాయం విద్యార్థులు మరింత పట్టుదలతో చదవడానికి ప్రేరణ కావాలి" అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యాభివృద్ధి కూడా తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ గారు, విట్టల్ రెడ్డి, నర్సింలు, దామోదర్, గిరిధర్, శ్రీనివాస్, శంకర్, సలీం, రాములు, స్వప్న, సౌజన్య, వీణ, సంతోషిమాత, లక్ష్మణ్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

## - అక్సాన్ పల్లి పాఠశాలలో ఘనంగా

## స్వయం పరిపాలన దినోత్సవం

**అందోలు, ఫిబ్రవరి24, (ప్రజాజ్యోతి):** విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. అందోలు మండలం అక్సాన్ పల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారు రోజు నిర్వర్తించే బాధ్యతలకు భిన్నంగా నేడు శ్రోతల నుండి ఉపన్యాసకులుగా మారి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తమ కేటాయించబడిన బాధ్యతలను ఎంతో శ్రద్ధగా నిర్వర్తించి భళా అనిపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా హనీ శ్రీ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా కృష్ణవేణి, సంపూర్ణ, అవంతిక, సహస్ర, జ్ఞానేశ్వరి, రేణుక, రాధిక, జ్యోత్స్న, లక్ష్మణ్, రామ్, రాహుల్, హర్ష, అరవింద్, రితిక్, పీఈటీలుగా.. రాహుల్, స్నేహిత్, హర్షిని విధులు నిర్వహించారు. వీరితో పాటు కలెక్టర్ గా హారిక, డీఈఓ గా శివాని, ఎం ఈ ఓ గా నికిత, కాంప్లెక్స్ హెచ్ఎం గా ధనుష్ వ్యవహరించారు.



**విద్యార్థులు నిర్వర్తించిన బాధ్యతలకు ప్రాణం పోశారు: ఎచ్ఎం.బాలరాజు గౌడ్**

పాఠశాలలో నిర్వర్తించిన స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా హెచ్ఎం బాలరాజు గౌడ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు వింటూ.. అల్లరి చేస్తూ.. ఒకరితో ఒకరు పోటీ పడే విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వర్తించిన బాధ్యతలకు ప్రాణం పోశారని అన్నారు. పలు సందర్భాల్లో తరగతి గదుల్లో సైతం అల్లరి చేస్తూ క్రమశిక్షణ లోపించేలా వ్యవహరించే విద్యార్థులు నేడు తమకు కేటాయించబడిన బాధ్యతలను ఎంతో శ్రద్ధగా నిర్వర్తిస్తూ ఆయా పాత్రల్లో ఇమిడిపోయి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడంలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థుల ప్రతిభను ప్రశంసించకుండా ఉండలేం అన్నారు. విద్యార్థులకు వారికి ఆసక్తిగల రంగంలో సరైన ప్రోత్సాహం అందిస్తే అద్భుతాలు సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలరాజు గౌడ్, ఉపాధ్యాయ బృందం సాహెబ్ హుస్సేన్, శంకరయ్య, ఫణీందర్ నాథ్ లు పాల్గొన్నారు.

# రంగంపేట లో రంగనాయక స్వామి ఉత్సవాలు

## భజన మండలి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి

## శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి పర్యవేక్షణ లో పూజల నిర్వహణ



**కొల్చారం (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 24:** వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేటలో 17 వందల శతాబ్దంలో రెడ్డి రాజుల కాలంలో నిజాం రాజులచే ఆడపులిగా పిలవబడ్డ రాణి శంకరమ్మ దత్తత పుత్రుడైన రాజ సదాశివరెడ్డి కాలంలో ఆలయం నిర్మించబడినదిగా చరిత్ర ద్వారా తెలియవస్తుంది. ఇక్కడి స్వామి వారి విగ్రహం పూర్తిగా శ్రీరంగంలోని స్వామివారిని పోలి ఉండడం కనిపిస్తుంది. స్వామి వారి పక్కనే 12 మంది ఆళ్వార్లు కనిపిస్తారు. శ్రీరంగం నుంచి మహా ప్రసాదాన్ని తీసుకువచ్చి,అఖండ దీపములచే స్వామివారిని నెలకొల్పారు. పూర్తి రాతి కట్టడం దంగు సున్నంతో నిర్మించబడ్డ దేవాలయం కొంతమేర దెబ్బ తినడం జరిగింది. దీంతో భక్తుల సహకారంతో రంగనాయక భజన మండలి,ఆలయ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేపట్టి పునర్నిర్మాణం గావించారు. లి పూజా కార్యక్రమాలు..సంప్రోక్షణ కార్యక్రమం రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పూజారుల ద్వారా పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. 26 గురువారం న గణపతి పూజ, పుణ్యాహవచనం,వాస్తు హోమం,ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఉంటుంది. 27 న శుక్రవారం వేద పారాయణం ద్వారా తోరణ, విష్ణు సహస్ర పారాయణం పూజాది కార్యక్రమాలు. 28 న శనివారం ధ్వజ కుంభ ఆరాధన,మహా పూర్ణాహుతి, విగ్రహ మూర్తి స్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి మూడు రోజుల పాటు నిత్య హోమం జరగనుంది. ఇందుకు సంబంధించి ఆలయ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఉద్యోగుల డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలి

### -టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్



**అల్లాదుర్గం ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** టీఎన్జీవో అల్లాదుర్గం యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఐబి కార్యాలయంలో జిల్లా నాయకుల సమక్షంలో టిఎన్జీవో అల్లాదుర్గం యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం, శంకరంపేట్, రేగోడు మండలాలకు చెందిన టీఎన్జీవో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మెదక్ **టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ మాట్లాడుతూ:** ప్రభుత్వాల సైతం ఉద్యోగుల హక్కుల పట్ల బాధ్యతయుతంగా సానుకూలంగా ఉండాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా కంటి తుడుపు చర్యలు చేపట్టి బకాయిలను మరింత పెంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లాను భౌగోళిక అంశాలను పరిగణలోకి తీసుకోకుండా రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడంతో నిరుద్యోగులకే కాకుండా ఉద్యోగులకు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా మెదక్ జిల్లా మొత్తాన్ని చార్మినార్ జోన్ లో కలపాలని డిమాండ్ చేశారు. అందుకు మండల స్థాయిలో టీఎన్జీవో యూనియన్లు సైతం నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. **జిల్లా కార్యదర్శి మినికె రాజ్ కుమార్ మాట్లాడుతూ:** ఉద్యోగికి వ్యక్తిగత లాభాలతో పనిలేదని, ఉద్యోగి హక్కులకు భంగం కలగకుండా ఉంటే ప్రజలకు మరింత సేవ చేయగలుగుతాడని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల వ్యవస్థలను అస్తవ్యస్తము చేసిన కారణంగానే ఉద్యోగులు తగిన బుద్ధి చెప్పారని ఈ క్రమంలో ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగ వ్యవస్థల హక్కులకు భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తే టీఎన్జీవోస్ తగిన విధంగా ప్రవర్తిస్తుందని, అందుకు ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. **జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ:** ప్రభుత్వం ఉద్యోగులకు ఒక కోటి 20 లక్షల ప్రమాద బీమాను అందించే విధంగా చర్యలు తీసుకోవడం, ఉద్యోగులు ప్రభుత్వం సంయుక్తంగా నిధుల సమీకరణతో ఉద్యోగికి కార్పొరేట్ వైద్యం అందించేందుకుగాను హెల్త్ కార్డ్స్ మంజూరు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు కచ్చితంగా విడుదల చేసే విధంగా విధి విధానాలు ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ ఫోరం ప్రెసిడెంట్ గోపాల్, పంచాయతీ సెక్రటరీ ఫోరం అధ్యక్షులు సంతోష్, అల్లాదుర్గం యూనిట్ ప్రెసిడెంట్ ధర్మచందర్, ట్రెజరర్ వినీత్, వైస్ ప్రెసిడెంట్లు లింగప్ప, చంద్రకాంత్, జాయింట్ సెక్రెటరీ సునీల్, టీఎన్జీవో ఉద్యోగులు మహేందర్ రెడ్డి, అంజయ్య, చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందం మహబూబాబాద్ సందర్శన

### - వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు నేపథ్యంలో కూలీల అభిప్రాయాలు సేకరణ



**మరిపెడ,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ అండ్ అజీవికామిషన్ గ్రామీణ్ గా మార్చిన నేపథ్యంలో,గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నుంచి ప్రత్యేక బృందం తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పాంబండ తండా,బోజ్య తండా గ్రామాలను సందర్శించింది.ఈ సందర్శనలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి,పథకంలో ఏ మార్పులు చేస్తే మరింత బాగుంటుందని, ఏపనులు ముఖ్యంగాఅవసరమని, పథకాన్ని ఎలాసమర్థవంతంగావినియోగించుకోవాలనివివరాలు సేకరించారు.అలాగే గత సంవత్సరం ఈ పథకం కిందచేపట్టినకొన్నిపనులను స్థలంలో పరిశీలించారు.పర్యటనలో ఢిల్లీ బృంద సభ్యులు అమిత్ శ్రీవాస్తవ్,పారస్ శర్మ,మోహిత్ కుమార్,మధుసూదన్,రఘువీర్ తదితరులు కూలీలతో ప్రత్యక్ష సంభాషణ జరిపారు. ఉపాధి అవకాశాలు,వేతనాల చెల్లింపు,పనుల నాణ్యత,ఎదురవుతున్న సమస్యలు, సూచనలపై వివరంగా చర్చించారు. కూలీలు చెప్పిన అభిప్రాయాలను బృందం శ్రద్ధగా నమోదు చేసుకుంది.ఈ కార్యక్రమంలో మరిపెడ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,బయ్యారం ఎంపీడీవో, గంగారం ఎంపీడీవో,ఎంపీఓ సోమ్లాల్, పంచాయతీరాజ్ డీఈ,ఏఈలు, పాంబండ తండా మరియు బోజ్య తండా సర్పంచులు,గ్రామ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.అధికారులు పథకం అమలు విధానాలు,గతేడాది చేసిన పనుల వివరాలను బృందానికి తెలియజేశారు.

# ఆకస్మికంగా ఉపాధిహామీ పనులను తనిఖీ చేసిన సర్పంచ్

**కేసముద్రం, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** మండలంలోని నారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ ధరావత్ యమున సుమన్ నాయక్ మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ మేరకు స్వయంగా కూలీలతో మాట్లాడి పనుల ప్రాముఖ్యతను వివరిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉపాధి కల్పనకై జాతీయ గ్రామీణ ఉపాధి హామీ



పథకాన్ని తీసుకువచ్చారని వివరించారు.పని ప్రదేశాలలో ఎదురవుతున్న సమస్యలు,వాటి పరిష్కారం గురించి తెలుసుకున్నారు.వారి వెంట పంచాయతీ కార్యదర్శి నిరంజన్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ పందుల సురేష్ ,ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

# అర్ధరాత్రి వర్షంతో మురికెక్కిన కాలువలు

### - స్వయంగా పారా పట్టి శుభ్రం చేసిన కౌన్సిలర్ మెరుగు రాము



**మరిపెడ,ఫిబ్రవరి24 (ప్రజాజ్యోతి):** మరిపెడ పట్టణ కేంద్రంలో రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.దీంతో పట్టణంలోని 4 వ వార్డ్ కాలువల్లో చెత్త,చెదారం పేరుకుపోయి మురికి నీరు నిండిపోయింది.ఈ విషయం తెలుసుకున్న 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము వెంటనే స్పందించారు.ఆయన మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందిని వెంటనే పిలిపించి,మురికి కాలువను శుభ్రం చేయించే ఏర్పాట్లు చేశారు.అంతేకాదు, కౌన్సిలర్ మెరుగు రాము స్వయంగా పారా పట్టి కాలువ శుభ్రపరిచారు.ఈ చర్య పట్టణ ప్రజల్లో ఆయన పట్ల గౌరవాన్ని మరింత పెంచింది.ప్రజల సమస్యల పట్ల స్పందించడం మా బాధ్యత.వర్షం వల్ల ఏర్పడిన మురికిని తొలగించకపోతే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.అందుకే వెంటనే చర్య తీసుకున్నాం అని కౌన్సిలర్ మెరుగు రాము తెలిపారు.మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం,పరిశుభ్రతపై ఇలాంటి పనులు కొనసాగాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యమకారుల పట్ల హైకోర్టు చారిత్రాత్మక తీర్పు

### -హర్ష వ్యక్తం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులు

**కేసముద్రం, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** ఉద్యమకారుల పట్ల హైకోర్టు చారిత్రాత్మక తీర్పు అని తెలంగాణ ఉద్యమకారులు అన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు,పెన్షన్ 8 వారాల్లో ఇవ్వాలని హైకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడంతో కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ 8 వారాల్లో ఇవ్వాలని హైకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చినందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విధివిధానాలు ప్రకటించి, సంబంధిత జి.వో. విడుదల చేయాలని, వీటితో పాటు కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలైన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, మరణించిన ఉద్యమకారుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, అర్హత ఉన్న ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అనంతరం పిసిసి సభ్యులు గుగులోత్ దస్రు మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, భట్టు శ్రీనివాస్, శివారపు శ్రీధర్, గంధసిరి సోమన్న, వంగాల అశోక్, పింగిళి శ్రీనివాస్, జనిగల కొమురెల్లి, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, చుంచు సూరయ్య, కీర్తి సమ్మయ్య, మాందాటి ఆంజనేయులు, గాండ్ల మహేంద్రం తదితరులు పాల్గొన్నారు.

